# కర్నూలు | నంద్యాల వార్త

20 సెప్టెంబర్, 2024 శుక్రవారం పేజీలు 4


## కర్నూలు నుండి విజయవాడకు.. రైలు సౌకర్యం కల్పించండి

- ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందించిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
కర్నూలు టౌన్ నుండి విజయవాడ జంక్షన్ వరకు రైలు సౌకర్యం కల్పించాలని రైల్వేశాఖ సహాయమంత్రి వి సోమణ్ణను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మ ంత్రి సోమణ్ణను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిసి రైల్వే సమస్యలపై వినతిపత్రం అందించారు. రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్ నెట్‌వర్కుసహా అన్ని మౌలిక సదుపాయాలు కలి ్పంచేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇదే సమయంలో కర్నూలు రాజధాని అమరావతికి ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చాల ఇబ ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో అనేక వ్యాపార కార్యకలాపాలు సాగుతున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి టీజీ భరత్ తీసుకెళ్లారు. ఈనేపథ్యంలో ముంబాయిలో కర్నూలు జిల్లా పారిశ్రామిక వేత్తల వ్యాపార కనెక్టివిటిని మెరుగుపరచడానికి కర్నూలు నుండి ముంబాయికి వారంలో ఒకటి లేదా రెండు సార్లు రైలు సౌకర్యం కల్పించాలన్నారు.

## అప్పుల బాధ తాళలేక..
## యువరైతు ఆత్మహత్య..!

- రోదనలతో దద్దరిల్లిన ఆసుపత్రి
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



**ఆదోని,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**
అప్పుల బాధ తాళలేక యువరైతు ఈడిగ నరసిం హులు(30) ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురు వారం చోటుచేసు కుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. యువ రైతు నరసింహులు గత రెండుమూడేళ్లుగా పొలాలను కౌలుకు మరియు తన సొంత పొలమైన పొలంలో సాగు చేస్తూ ఉండేవాడని గత మూడేళ్లుగా సరిగా వర్షాలు రాక పంటలు పండక అప్పుల బారిన పడ్డాడని అప్పు చేసి పెట్టుబడులు పెట్టినా పెట్టుబడులు అప్పులుగా మిగిలిపోవడంతో చేసిన అప్పులను తీర్చలేక చావే శరణ్యమని ఈ దారిని ఎంచుకు న్నాడేమోనని కుటుంబసభ్యులు తెలిపారు. డివిజన్ పరిధిలోని పెద్దకడుబూరు మండలం నెమలికల్లు ఫారెస్టు అడవులలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటూ సెల్ఫీ వీడి యోను తీసి కుటుంబ సభ్యులకు పంపాడు. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంతలోపు మృతిచెందినట్లు సమా చారం. మృతుడికి భార్య,ఒక కూతురు ఉన్నారు. యువరైతు మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం దద్దరిల్లింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెద్దాస్పత్రిలో.. పడకేసిన పరిపాలన..!

- వైద్యులు, ఉద్యోగుల అసంతృప్తి
- సెక్యూరిటీ గార్డులు లేక ఇబ్బందులు
- ప్రత్యామ్నాయంపై దృష్టి సారించని అధికారులు
- రిటైర్డ్ అయిన వారికి సైతం డ్యూటీలు వేస్తున్న మహానుభావులు
- స్టాఫ్‌నర్స్ రోస్టర్‌పై విమర్శలు
- మధ్యాహ్నం నుంచి ఓపిలలో ట్రైనీ వైద్యులే గతి



అసలు పనికి ఎగనామం...
చేసిన చిన్న చిన్న పనులను భూతద్దంలో చూస్తూ పోస్టులు... మాకు మేమే సాటి అంటూ వాట్సప్‌లో ఉదరగొడతారు. ఆ వాట్సప్ పోస్టులు చూసి అబ్బో.. ఎంత అభివృద్ధి జరుగుతుందో అనుకుంటే పొరపాటు అవుతుంది. అదేమంటే అసలు పని గాలికొదిలేసి కొసరు పని చేస్తూ అదే గొప్ప పనిగా చాటింపు వేసుకుంటున్నారు. దీంతో అక్కడి పరిపాలన పూర్తి అస్తవ్యస్తంగా అయిపోయింది. అయితే ఈ వాట్సప్ పోస్టుల్లో వచ్చే కొసరు పనుల పోస్టులతో నాయకులను, ఉన్నతాధికారులను, ప్రజలను మభ్యపెట్టడం వారికే చెల్లింది. వారి పనితీరు ఎలా ఉంటుందంటే... రిటైర్డ్ అయిన వారికి కూడా విధులు కేటాయించడం... మధ్యాహ్నం నుంచి ఓపీలకు హాజరు కాని కొందరు వైద్యుల పట్ల ఉదాసీనత...

**కర్నూలు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
కర్నూలు సర్వజన వైద్యశాల చాలా జిల్లాలకు వైద్యం అందించే వైద్యాలయం. అలాంటి వైద్యాలయంలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తున్నామని ప్రతి రోజు వాట్సప్ లలో పోస్టులు పెడుతున్నారు. వారి పోస్టులలో అధికారుల సాధారణ విజిటింగ్ పనులను కూడా గొప్ప విషయంగా చూపిస్తున్నారు. దీంతో మన పెద్దాసుపత్రి అధికారులు ఎంతో సాధించేస్తున్నారని చూసేవాళ్ళు తెగ ఆనంద పడిపోతున్నారు. అయితే అసలు విషయం వేరేలా ఉంది. వారి పనితీరు ఎంత గొప్పగా ఉంది అంటే... డ్యూటీలు వేసే రోస్టర్‌లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కూడా విధులు కేటాయిస్తున్నారు. ఎవరు విధుల్లో ఉన్నారు.. ఎవరు రిటైర్డ్ అయ్యారు.. అనే విషయం కూడా అధికారులకు తెలియడం లేదు. అంతగా వాట్సప్‌లలో మునిగిపోయారు. తాజాగా ఎంఎన్ఓలకు సంబంధించి డ్యూటీ రోస్టర్‌ను వేశారు. అందులో రిటైర్డ్ అయిన వారికి కూడా డ్యూటీలు వేశారు. ఉన్నతాధికారి సంతకంతో డ్యూటీ చార్ట్ బయటకు వచ్చేసింది. మరి రిటైర్డ్ అయిన ఉద్యోగులు డ్యూటీకి రావలెనా.. లేక వారి స్థానంలో వేరే వారు డ్యూటీ చేయాలా.. అనే విషయంలో స్పష్టత రాలేదు. ఆ విషయం పది నిమిషాల్లో సరి చేయవచ్చు. కానీ దాన్ని సరి చేయటానికి కూడా తీవ్ర జాప్యం చేసి విమర్శలు మూటకట్టుకున్నారు. ఇక ప్రధానంగా సెక్యూరిటీ గార్డులకు వారి ఏజెన్సీ జీతాలు ఇవ్వలేదని, విధులకు రావడం లేదు. సుమారు 270 మంది సెక్యూరిటీ గార్డులలో కేవలం 50 మంది లోపు మాత్రమే విధులకు హాజరవుతున్నారు. మరి మిగిలిన వారి విధులు ఎవరు చేస్తారు.. వారి గైర్హాజరు కారణంగా ఆస్పత్రిలో వచ్చే సమస్యలకు పరిష్కారం ఏమిటి ... ప్రత్యామ్నాయం ఏమిటీ... అనే విషయం అక్కడ అధికారులకు పట్టలేదు. ఏజెన్సీ నిర్వాహకుడు జీతం ఇవ్వలేదు. ఆ విషయంపై ప్రభుత్వానికి లేఖ రాయాలి. సెక్యూరిటీ లేకపోవడం...

• వివరాలు 2లో

## ఎల్ఎల్‌సీ కాలువలో..
## యువకుడు గల్లంతు



**హాలహర్వి, సెప్టెంబర్19, ప్రభాతవార్త;**
మండలంలోని బాపురం ఎల్ఎల్‌సీ కాలువలో యువకుడు గల్లంతయ్యాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు... బాపురం గ్రామానికి చెందిన సోమశేఖర్‌గౌడ్(35) అనే యువకుడు గురువారం పొలం పనులకు వెళ్లాడు. పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తున్నాడు. దాహం వేయడంతో కాలువలో నీరు తాగేందుకు కాలువలోకి దిగాడు. సోమశేఖర్‌గౌడ్ నీరు తాగి బాటిల్‌లో నీరు నింపుకుంటున్న సమయంలో కాలు జారి కాలువలోకి పడిపోయాడు. సోమశేఖర్‌గౌడ్‌కు ఈత రాకపోవడంతో కాలువలో గల్లంతయ్యాడు. ఇది మనించిన ఇరుగు పొరుగువారు కేకలు వేయడంతో అక్కడే ఉన్న కొంతమంది యువకులు సోమశేఖర్‌గౌడ్ కోసం గాలించారు. అయినా సోమశేఖర్‌గౌడ్ ఆచూకీ లభించలేదు. వెంటనే హాలహర్వి ఎస ఐ చంద్ర, బాపురం ఎంపీటీసీ ప్రహ్లాదరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే గజ ఈతగాళ్లను రప్పించి సోమశేఖర్‌గౌడ్ కోసం కాలువలో గాలిస్తున్నారు. కాలువలో గల్లంతైన యువకుడు సోమశేఖర్‌గౌడ్‌కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

## వంద రోజుల విజయాలపై ప్రజా వేదికలు

: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా టెలీ కాన్ఫరెన్స్

**కర్నూలు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలపై సెప్టెంబర్ 20 నుండి 26వ తేదీ వరకు ప్రజా వేదికలు(గ్రామ సభలు) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఈ అంశంపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు , ఎంపిడిఓ లు,మునిసిపల్ కమిషనర్ లు,తో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 20 నుండి 26వ తేదీ వరకు నిర్వహించే ప్రజా వేదికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ను రూపొందించాలని జిల్లా పరిషత్ సీఈఓ ను, డివిల్డిఓ ను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి,కరపత్రాలు, డోర్ స్టిక్కర్‌లను అందచేసి, కరపత్రంలోని విషయాలను ప్రజలకు వివరిస్తారని కలెక్టర్ తెలిపారు.. ఈ మేరకు సచివాలయ సిబ్బందిని హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కి సంబంధించి ఇప్పటి వరకు 12 మండలాలు మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన మండలాల ఎంపిడిఓ లతో మాట్లాడి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పత్తికొండ ఆర్డీవో, ఆదోని సబ్ కలెక్టర్ లను ఆదేశించారు.పాంప్లెట్స్, స్టిక్కర్లు రాత్రి లోపు ప్రతి మండలానికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి , జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి,మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవోలు,తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితులకు.. శ్రీశైలం నియోజకవర్గం నుంచి భారీ విరాళం

: రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి రూ.2,22,70,749 కోట్ల చెక్కు అందజేత
: శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
: రాష్ట్ర మంత్రులతో కలసి నియోజకవర్గం నుంచి భారీ విరాళం అందించిన ఎంఎల్ఏ బుడ్డా



**ఆత్మకూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**
విజయవాడ వరద బాధితులకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి భారీ విరాళం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు బిసి.జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండి ఫరుక్ చేతులు మీదుగా రూ. 2,22,70,749 కోట్ల చెక్కును అందజేశారు. గురువారం అమరావతిలోని సిఎం క్యాంపు ఆఫీసులో ఈ కార్యక్రమంను చేపట్టారు. ముందుగా శ్రీశైలం బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాంను ముఖ్యమంత్రికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అందించారు. అనంతరం వరదలో నష్టపోయిన బాధితులకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి ప్రజలు భారీ స్థాయిలో విరాళాలు అందించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ మాట్లాడుతూ బుడమేరు వరద విపత్తులో సర్వం కోల్పోయిన విజయవాడ ప్రజలకు శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు ఎంఎల్ఏ మాటను గౌరవించి భారీ విరాళాలు అందించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బాధితుల సహాయర్థం కోసం అందించిన విరాళాలు సిఎం రీలిఫ్ ఫండ్‌కు చేరడం హర్శించదగ విషయమని అన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలు అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రితో ప్రత్యేకించి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చర్చించడం జరిగిందన్నారు. త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అభివృద్ధి సంక్షేమపథకాలతో పాటు విద్యా, ఉపాధి, వైద్యం, ఆర్థిక భరోసా కల్పించే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ పిఏ రమేష్ యాదవ్, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, నియోజకవర్గ టిడిపి యువ నాయకులు యుగందర్‌రెడ్డి, మాజీ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వెంకటాపురం టిడిపి సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ మహానంది రాజేంద్రారెడ్డి, కురుకుంద మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకుడు షాబుద్దిన్, వెలుగోడు మండలం సీనియర్ నాయకులు అన్నరపు శేషిరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ అశోక్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జీలు వివిద మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక రూపొంధించండి

**నంద్యాల,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసితత్ భారత్ 2047లో భాగంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొంధించి నవంబర్ 1వ తేదీన అవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నట్లుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖాధిపతులు, కార్యదర్శిలతో వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాల కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, సిపిఓ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతు ఏడిదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొంధిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 మినియన్ డాలర్ల ఎకానిమిక్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నట్లు సి.యస్.పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యాలైన జీరో పేదరికం ఈజ్ ఆఫ్ లివింగ్, ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్, డేటా సెంటర్, హార్టిఫిషల్, ఇంటలిజెన్స్ వంటి గ్రోత్, వంటి జిల్లాలో ప్రాముఖ్యం కలిగిన అంశాలను దృష్టిలో ఉంచుకొని అయిదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళిక రూపొంధించుకోవాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. జిల్లా ప్రణాళిక ఆదారంగా చేసుకొని మండల స్థాయిలో అయిదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికలను సిద్దం చేయాలని తెలిపారు. అదే విధంగా ఈ నెల 21 నుండి అక్టోబర్ 5లోగా స్వర్ణాంధ్ర 2047 పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల, మున్సిపల్ , గ్రామ పంచాయితీ స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని సి.యస్.వెల్లడించారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో రైతులు, ప్రముఖ వ్యక్తులు ఇతర ప్రముఖ సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయిలో యం.పి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, తదితర ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సి.యస్. సూచించారు. స్వర్ణాంధ్ర 2047పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 21 నుండి అక్టోబర్ 5వ తేదీల మధ్య వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్తులకు వ్యాస రచన వకృత్వ పోటీలను నిర్వహించాలని కలెక్టర్లకు సి.యస్.స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో బాగంగా అన్నిశాఖల నుండి ప్రణాళికలు తెప్పించుకోవాలని సీపీఓలను ఆదేశించారు. సెప్టెంబర్ 30 నాటికి మండల వారి ప్రణాళికలు అక్టోబర్ 15లోగా జిల్లా ప్రణాళిక సిద్దం చేయాలని సూచించారు.




## రెండవ విడత చెక్కులను సియంకు అందించిన న్యాయశాఖ మంత్రి

**నంద్యాల, సప్టెంబరు 19,ప్రభాతవార్తప్రతినిది**
వరద బాదితుల కోసం ప్రజలకు రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అందించినర చెక్‌లను మంత్రి ఫరూక్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు అందించారు.ఈ సందర్భముగా మంత్రి మాటా ్లడుతూ విజయవాడ వరద బాదితుల కోసం వారిని అదుకునేందుకు తాను ఇచ్చిన పిలుపుతో నంద్యాల ప్రజలకు ముందుకు వచ్చి వార వంతు అర్థిక సహా యాన్ని చెక్ రూపంలో అందజేయడము జరిగిందన్నారు. అ చెక్‌లను మెదటి విడతలో మంత్రి నారాలోకేష్‌కు అందించడము జరిగిందన్నారు. అలాగే రెండవ విడత ఈ రోజు సియం చంద్రబాబునాయుడుకు అందించామన్నారు. వరద బాదితులను అదుకోవడములో ముందుకు వచ్చిన వారందరికి మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఇంకా ప్రజలు ముందుకు వచ్చి వరద బాదితులను అదుకోవాల్సిన అవసరము ఎంతైన ఉందన్నారు.



## రాష్ట్రంలోని కష్టాలను చూసి నిదులు విడుదల చేయండి



**నంద్యాల, సెప్టెంబరు 19,ప్రభాతవార్తప్రతినిది**
రాష్ట్రంలో తుఫాన్ భీవత్సమునకు ఎపిలోని విజయవాడ మొత ఓతం అతలాకుతలకు అయిం దని రాష్ట్ర పరిస్థితులను అర్థము చేసుకుని రోడ్లకు నిదలు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు, మైళిక వసతుల శాఖశ్రీమంత్రి బిసి జనార ్ధనరెడ్డి కోరారు. గురువారము కేంద్ర విమానాయాల శాఖ మంత్రి రామ్మోన్‌నాయుడుతో కలిసి డిల్లీలో కేంద్ర మంత్రి నితిన గడ్కరీని మంత్రి బిసి కలిశారు. అయన రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై మంత్రికి నివేదిక రూపంలో అందించారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను చూసని అయిన నిదులు విడుదల చేయాలని కోరారు.

## హామిలను అమలు చేయడంలో చంద్రబాబుకు మరెవరు సాటికారు

- జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
ప్రజలకిచ్చిన హామిలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడుకు మరెవరు సాటికాలేరని హామిల అమలులో వారికి వారే సాటనీ కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడివి, జనసేన, బిజెపి ప్రభుత్వం జూన్ 12 అధికారం చేపట్టి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్బంగా మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టోను రూపొందించి వాటిలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయనున్నట్లు హామి ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన హామి మేరకు సామాజిక పెన్షన్లు పెంచడం, డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వడం, జిఓ నం.1 రద్దు, ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు రద్దు వంటివే కాకుండా ఉచిత ఇసుక, అన్నక్యాంటిన్లు ప్రారంభం వంటి హామిలను 100 రోజుల్లోనే అమలుకు నోచుకోవడం రానున్న దీపాళికి దీపం పథకం కింద మహిళలకు గ్యాస్ సిలిండర్లను కూడ అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో నాణ్యతతో కూడిన మద్యం విక్రయాలు జరిగించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇటీవల వరదల కారణంగా గడిచిన 15 రోజులలో తిరిగి విజయవాడను మాములు పరిస్థితికి తీసుకురావడంలో వారు చూపిన చొరవ అనితర సాధ్యమన్నారు. ఈనెల చివరి వారంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్ జిల్లాకు రానున్నట్లు తెలిపారు.

## బిజెపిని బలోపేతం చేద్దాం

- కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన చేద్దాం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల జీవన విధానం మారిందని, గతంలో ఎన్నడు లేనివిధంగా దేశ ప్రజలకు ఉచిత బియ్యం అందిస్తున్న భారత ప్రధాని నరే ంద్ర మోడీకి పేద ప్రజలందరు రుణపడి ఉన్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. సెప్టెంబరు 20న శుక్రవారం జరిగే సభ్యత్వ కార్యక్రమంలో అందరు పాల్గొనాలని నగరూరు కోరారు. 46వ వార్డు ఆశోక్ నగర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సభ్యుత్వ నమోదు కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ ఉప కులాల వారు హాజరుకావాలని కోరారు.

## వరద బాధితులకు రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు చేయూత

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరులో చదువుతున్న రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది విజయవాడ వరద బాధితులకు చేయూతనందించారు. పాఠశాల కరస్పాండెంట్ గోవింద్‌రెడ్డి ఆద్వర్యంలో సేకరించిన రూ. 25వేలు విరాళం మొత్తాన్ని గురువారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్బంగా రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులకు చదువుకుంటున్న చిన్నారులు మేముసైతం అంటూ తమకు తోచిన సహాయాన్ని విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇందుకు విద్యార్థులతో పాటు అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు విరాళాల ద్వారా సేకరించిన రూ. 25వేల నగదును సిఎం సహాయనిధికి పంపాలని తనకు అందచేశారన్నారు. ఈ మొత్తాన్ని సిఎం సహాయనిధికి పంపడం జరుగుతుందని రెయిన్‌బో పాఠశాలను మిగతా పాఠశాలలు ఆదర్శంగా తీసుకుని వరద బాధితులకు తోచిన సహాయం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య,ప్రసాద్,శ్యాముల్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

**పత్తికొండ,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**

విధులకు సక్రమంగా హాజరుకాని పత్తికొండ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మహేంద్రనాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు నలుగురు లెక్చరర్లు కూడా టైం టేబుల్ మార్చేశారన్నారు. వీళ్ల వేలకు వేలు వేతనాలు తీసుకుంటున్నారు కానీ విద్యార్థులకు విద్యాబోధన అందించకుండ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అలాగే కళాశాల అటెండర్‌ను డ్రైవర్‌గా మార్చేసుకున్నారన్నారు. కళాశాలలో ప్రిన్సిపల్ అవినీతి,అక్రమాలకు హద్దు లేకుండ పోయిందన్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో తాగునీటి సౌకర్యాలు కూడా లేవని కళాశాల బాగా అభివృద్ధి చెందిందని నాయకుల దగ్గర మాత్రం శాలువాలు కప్పి సన్మానాలు చేసి తన అవినీతిని కప్పుకుంటున్నారన్నారు. ఇలాంటి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

## షేక్షావలి,షాషావలి స్వాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు**

**హొళగుంద,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**

ఎల్లార్తి షేక్షావలి,షాషావలి స్వాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు అన్నారు. గురువారం ఎల్లార్తి షేక్షావలి,షాషావలి దర్గాలను ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు దర్శించుకున్నారు. ఆలూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు ఘనస్వాగతం పలికారు. అలాగే దర్గాలో స్వామి వార్లకు ప్రత్యేక ఫాతేహాలు,ప్రార్థనలు చేయించారు. స్వామి వార్ల దర్శనార్థం వచ్చిన పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు చేతుల మీదుగా ఉరుసు మహోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ఎల్లార్తి దర్గాల ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామన్నారు. శ్రీ షేక్షావలి,షాషావలి తాలు ఎంతో మహిమ కలవారని స్వామి వారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులకు మంచి దిగుబడులు వచ్చి సంతోషంగా ఉండాలని ఆ స్వామి వార్లను కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ఉరుసు మహోత్సవానికి ఆంధ్ర,తెలంగాణ,కర్ణాటక నుండి అనేకమంది భక్తులు వస్తుంటారని అందరికి మెరుగైన సౌకర్యాలు కలి ్పంచాలని అధికారులు,నిర్వాహకులను కోరారు.

## పేదోడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం..

**:- వందరోజుల్లోనే అన్న క్యాంటీన్ హామీ అమలు**

**:- టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు**

**ఆదోని,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**



ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని 1వ వార్డు టిడిపి కౌన్సిలర్ పార్వతి,ఇంచార్జ మున్సిపల్ కమీషనర్ అనుపమలతో కలిసి ఉమాపతినాయుడు అన్నా క్యాంటీన్‌ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు పూర్తిగా మర్చిపోయారన్నారు. అన్నాక్యాంటీన్లు మూడుపూటల పేదప్రజల ఆకలి తీరుస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అన్నాక్యాంటీన్లను మధ్యలోనే తొలగించడంతో కొంతమంది ప్రజలు ధర్నా కార్యక్రమాలు కూడా చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే అన్నాక్యాంటీన్లను ప్రారంభించి హామీని అమలు చేసిన ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మారుతినాయుడు,వెంకటేష్ చౌదరి,కుబేర్‌నాథ్,శ్రీకాంత్‌రెడ్డి,ఉమ్మిసలీం తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ రికార్డుల తనిఖీ

**కొత్తపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నంద్యాల బీజీ రైల్వే స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, నందికోట్కూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె సుధారాణి గురువారం రెవిన్యూ రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా మండలంలోని చుక్కల భూములకు చెందిన పట్టాలపై ఆరాతీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అప్పటి ప్రభుత్వాలు ఇచ్చిన చుక్కల భూముల పట్టాల వివరాలు పరిశీలించామన్నారు. ఏఏ గ్రామాల్లో ఎంత మంది చుక్కల భూముల పట్టాలు ఉన్నాయి అన్న విషయాలు ఆరాతీశామన్నారు. ప్రభుత్వం ఫ్రీ హోల్డ్, ల్యాండ్ రీ వెరిఫికేషన్ ప్రక్రియ మొదలు పెట్టిందన్నారు. గ్రామాల్లో ప్రతి రెవిన్యూఅధికారి చుక్కల భూములకు చెందిన వివరాలను సేకరించాలని సూచించారు. దీని ద్వారా చుక్కల భూములను రైతుల పేరుమీద రిజిస్ట్రేషన్‌చేయించుకునే వెసులుబాటు కలిగిస్తుందన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు నిబద్దతతో పనిచేసి ప్రభుత్వం సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రత్యేకాధికారుల నియామకం

**నంద్యాల టెక్కె, 19 సెప్టెంబరు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం నినాదంతో చేపట్టే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులను పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంద్యాల మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల్లో ఈనెల 20వ తేది శుక్రవారం నుండి 26వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వందరోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో కూడిన స్టిక్కర్లు, కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేయనున్నారని తెలిపారు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో చేపట్టే ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొంటారని ప్రత్యేకాధికారులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీడీఓ కోరారు.

## వార్డు సచివాలయ కార్యదర్శులకు బదిలీల కౌన్సిలింగ్

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలకసంస్థతో పాటు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న వార్డు సచివాలయ కార్యదర్శులకు గురువారం నగర పాలక కౌన్సిల్ హాల్‌లో బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈబదిలీల ప్రక్రియ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు పరిశీలించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, డిసిపి సంధ్య, సూపరింటెండెంట్ మంజూర్ బాష, రమేష్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## "ఇది మంచి ప్రభుత్వం" 100 రోజుల పాలనపై ప్రజావేదిక

**వెలుగోడు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** ఈనెల 20వ తేది నుండి 26వ తేది వరకు "ఇది మంచి ప్రభుత్వం" అని 100 రోజుల పాలన పూర్తి అయిన సందర్బంగా నిర్వహిస్తున్నారు. దీనికి వెలుగోడు మండలంలో ఇంటింటి సర్వే మరియు ప్రజావేదిక నిర్వహించాలని అదేశాలు జారీ చేసి ఉన్నారు. 20వ తేదిన వెల్పనూరు, 21న బోయరేవుల, గుంతకందాల, 23న మోత్కూరు, మాధవరం, 24న రేగడగుడూరు, 25న వెలుగోడు, 26వ తేదిన అబ్దులాపురం గ్రామాల్లో ఇంటింటి సర్వే, ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## దళిత గోవిందమ్మ దాడి కేసును నీరుగారిస్తే సహించం..!

**:- కల్లుకుంట గ్రామాన్ని కలెక్టర్ సందర్శించాల్సిందే..**

**:- దాడిలో కీలకమైన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలి**

**:- కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లిన దళిత,ప్రజా సంఘాల నాయకులు**

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో దళిత యువకుడు కులాంతర వివాహం చేసుకున్నాడని ఏ తప్పు చేయని దళిత గోవిందమ్మపై విచక్షణ రహితంగా బిసి కులస్తులు దాడి చేసిన కేసును నీరుగారిస్తే సహించమని,జిల్లా కలెక్టర్ కల్లుకుంట గ్రామాన్ని సందర్శించాల్సిందేనని,దాడిలో కీలకపాత్ర పోషించిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాల్సిందేనని దళిత,ప్రజాసంఘాల నాయకులు సాల్‌మాన్ రాజు,బొగ్గుల జైపాల్,జగదప్ప ముక్కరన్న,ఆనంద్‌రాజు, జంబన్న,బొగ్గుల రాజు,మంచారి బజారప్పలు డిమాండ్ చేశారు. గురువారం దళిత గోవిందమ్మ కేసులో నింధితులందరిని అరెస్టు చేయాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్దకడుబూరు నుండి వందలాదిమంది దళిత యువకులు,దళిత,ప్రజా సంఘాల నాయకులు కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దళిత గోవిందమ్మపై దాడి చేసి పదిరోజులు కావస్తున్నా జిల్లా ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించకుండ నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. దళితులంటే జిల్లా అధికారులకు ఎందుకు అంత చులకన అని నిలదీశారు. తూతూమంత్రంగా దాడిలో పదిమందిని అరెస్టు చేసి చేతులు దులుపుకోవడం కాదని భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండ ఉండేందుకు కేసుపై సమగ్ర విచారణ చేపట్టి దాడి వెనుక ఉన్న అసలైన వ్యక్తులను అరెస్టు చేయాలన్నారు. కల్లుకుంటలో దళితులపై జరిగిన దాడి జిల్లాలో ప్రకంపనలు సృష్టించిందని కానీ జిల్లా ఎస్పీ,కలెక్టర్ కానీ నేటికీ ఎందుకు కల్లుకుంట గ్రామాన్ని సందర్శించడం లేదని ఉన్నతాధికారుల వెనుక ఏ రాజకీయ శక్తి ఉందో బయటపెట్టాలన్నారు. దళిత గోవిందమ్మ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్,ఎస్పిలు కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి దళితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## పెద్దాస్పత్రిలో.. పడకేసిన పరిపాలన..!

(మొదటి పేజీ తరువాయి ) :

వలన తలెత్తే ఇబ్బందులను జిల్లా కలెక్టర్‌కు లేదా ఇతర ఉన్నతాధికారులకు నివేదించి ప్రత్యామ్నాయంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలి. ఏదీ లేదంటే ఎన్‌సీసీ విద్యార్థులను కాని, ఇతర విద్యార్థులను వాలెంటీర్‌లుగా తాత్కాలికంగా తీసుకునే అవకాశాలు పరిశీలించాలి. అలా చేయకపోవడం వలన సెక్యూరిటీ లేక ఆస్పత్రిలో జరుగుతున్న దొంగతనాలు, మహిళలపై వేధింపులతో రోగుల అటెండెంట్‌లు అల్లాడిపోతునా ్నరు. అయితే ఇక్కడ సదరు ఆసుపత్రి నిర్వహకులు సెక్యూరిటీ గార్డ్స్ డూటీకి రాకపోవడం వలన ఎలాంటి నష్టం లేదని వాదించే అవకాశం లేకపోలేదు. మరి సెక్యూరిటీ గార్డ్‌ల అవసరం లేకుంటే సెక్యూరిటీ గార్డుల సంఖ్య కుదించవచ్చు కదా అనే ప్రశ్న వస్తుంది.

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఔట్ పేషెంట్ విభాగాలు పనిచేస్తున్నాయని గొప్పలు చెబుతున్నారు. ఆహా నిజమా అనుకుని మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఓపికి వెళితే తెల్ల ముఖం వేసుకొని బయటకు రావలసిందే. అందుకు కారణం చాలా ఓపిలలో అసలు డాక్టర్లు ఉండటం లేదు. పిజి వైద్యులు మాత్రమే ఉంటున్నారు. మరికొన్ని చోట్ల జూనియర్ డాక్టర్లే దర్శనమిస్తున్నారు. దీంతో పెద్దాసుపత్రి వైద్యం పీజీలతో, జూనియర్ డాక్టర్‌లతో నడుస్తుందా అనే విమర్శ పెరిగిపోయింది. ఇక నర్సుల డ్యూటీ రోస్టర్లో చాలా కాలంగా అక్రమాలు జరుగుతున్నాయని కొందరు నర్సులు వాపోతున్నారు. పని భారం తక్కువ ఉన్న వార్డులు, సౌకర్యాలు ఉన్న వార్డులలో అనుకూలమైన వారికి మాత్రమే విధులు వేస్తున్నారని... మిగిలిన వారిని పని భారం ఎక్కువ ఉన్న వార్డులలో వేస్తున్నారని వాదన వినిపిస్తుంది. ఈ విషయాన్ని సరిచేయాలని ఎవరు ప్రయత్నించడం లేదు. ఇదంతా ఒక ఎత్తయితే అసలు చాలా విభాగాల హెచ్‌ఓడీలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. మరి వారిని వారి విధులు చేసుకోవ్వకుండా అనవసరమైన సమీక్షలు, సమావేశాల పేరుతో ధన్వంతరి హాలుకు పిలుస్తున్నారనే వాదన ఓ మూల వినిపిస్తుండగా.. వార్డులలో కావాల్సిన సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు విఫలమవుతున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా ఫలితాలు రావాలని వేదించడం ఎంతవరకు సమంజసం అనే చర్చ వినిపిస్తోంది. ఏది ఏమైనా ఒకటి.. రెండు.. మూడు.. అంటూ సమస్యలు చెప్పుకుంటూ పోతే పరిపాలన వైఫల్యంతో చెలరేగుతున్న సమస్యలు రోజురోజుకు శ్రుతి మించిపోతున్నాయి. మరి ఈ సమస్యలు పరిష్కరించడం అడ్మినిస్ట్రేషన్‌లో భాగం కాదా.. ఏది ఏమైనా ఆస్పత్రి పర్యవేక్షకులు ఇతర నిర్వాహకులు ఆసుపత్రిలో సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాల్సిందేననే భావన విడిచిపెట్టి... ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది లేకుండా తగిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని ముందుకు సాగాలని ప్రజా సంఘాలు సూచిస్తున్నాయి.

## పరిసరాలను పరిశుభ్రత మనందరి బాధ్యత

**ఆదోనిలీగల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త;** స్వచ్ఛతాహీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా గురువారం ఆదోని ఆర్టీసీ బస్టాండు డిపో మేనేజర్ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలిసి ఆదోని డిపో గ్యారేజీలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. చీపుర పట్టి పరిసరాల్లో ఏర్పడిన దుమ్మూ, చెత్తను ఊడ్చి పారేశారు. స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత కోసం కట్టుబడి ఉంటామని, అందుకోసం సమయాన్ని కేటాయిస్తామన్నారు. సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు చొప్పున పరిశుభ్రత కోసం స్వచ్ఛందంగా పాటు పడతామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయమని, ఇతరులతో వేయించమని, పరిశుభ్రత అన్నది దైవంతో సమానమని ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతుగా ప్రతిఒక్కరూ కృషి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పోషకాహార మాసోత్సవాలు

**ఆదోనిటౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త;** కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో (పోషణ్ మహా) పోషకాహార మాసోత్సవాలు గురువారం చేపట్టారు. ఈ సందర్బంగా పట్టణంలోని 24వ వార్డు క్రాంతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో వార్డులోని గర్భిణులు, మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారం కిట్టు, గుడ్లు, చిక్కులు, పాలు, బాలామృతం, చిరు ధాన్యాలలో ఉన్న పోషక విలువలు, ఆకుకూరల్లో దొరకే విటమిన్లపై ఆహారాల పట్ల అవగాహన కల్పించారు. అలాగే గర్భిణులకు సీమంతం జరిపారు. వార్డు కౌన్సిలర్ సిద్ధ కృష్ణవేణి, పాఠశాల హెచ్‌ఎం ఆరోగ్యమ్మ, మహిళా సంరక్షన కార్యదర్శి హైమావతి, వార్డు అడ్మిన్ కిరణ్, వెల్ఫేర్ సెక్రటరీ నరసింహులు, ఏఎన్‌ఎం భాగ్యమ్మ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎంపిడిఓ మారిన.... మారని సమాచారం హక్కు బోర్డు

**-వెల్దుర్తి ఎంపిడిఓ బదిలీ అయి 40 రోజులైన ఇంకా మారని ఆ అధికారి పేరు..**




**వెల్దుర్తి,సెప్టెంబర్19,ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎంపిడిఓ మారినను సమాచారం హక్కు బోర్డుపై ఇంకా పేరు మారలేదు.ఎన్నికల సమయంలో వెల్దుర్తి ఎంపిడిఓగా వచ్చిన యన్.శివశంకరప్ప ప్రభుత్వం మారాక బదిలీల్లో భాగంగా బదిలీ అయి 40రోజులు దాటింది.ఇదే కార్యాలయంలో గత నెల 9న అధికారులు బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓకు సన్మాన కార్యక్రమం సైతం నిర్వహించారు.ఎంపిడిఓ బదిలీతో వెల్దుర్తి ఎంపిడిఓగా శివమల్లేశ్వరప్ప పదవీబాధ్యతలు చేపట్టి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.అయితే ఎంపిడిఓ కార్యాలయం బయట ఉన్న సమాచార హక్కుచట్ట ం బోర్డుపై ఇంకా ఇప్పటికి యన్.శివశంకరప్ప పేరే ఉంది.ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఎంపిడిఓ ఎవరు అనేది అర్థం కావడం లేదని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారి పేరు మారుస్తారో లేదో వేచి చూడాలి ్సందే.

## ఆదోని మెడికల్ కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి

**- మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయం విరమించుకోవాలి : ఆర్‌ఏవీఎఫ్ నాయకుల డిమాండ్**

**ఆదోనిలీగల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త;** ఆదోని మెడికల్ కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయం విరమించుకోవాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్‌ఏవీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఆదోని పట్టణంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ కాజా మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిచిపోయిన ఆదోని మెడికల్ కాలేజీ పనులను తక్షణమే ప్రారంభించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 నూతన మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసే దిశగా ఎన్‌ఎంసీకి లేఖ రాయడం దారుణమన్నారు. ఈ నిర్ణయంతో నష్టపోయేది పేద విద్యార్థులేనని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ కావాలనే ఆశయంతో లక్షలాది రూపాయలు పెట్టి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న ప్రయివేటీకరణ నిర్ణయంతో నిరాశ నిస్పృహతో ఉన్నారని, పేద విద్యార్థులకు వైద్య విద్యను మరియు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలంటే ప్రయివటీకరణ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమలోని పులివెందుల మెడికల్ కాలేజీలో 50 సీట్లు రద్దు చేయాలని ఏకంగా కేంద్రానికి లేఖ రాయడం రాయలసీమను అవమానించడమేనని వారు అన్నారు. పక్క రాష్ట్రాలు మెడికల్ సీట్ల కోసంకేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే వచ్చిన సీట్లను వద్దనుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే అన్ని మెడికల్ సీట్లను ఫ్రీ ఇస్తామని చెప్పి గద్దెనెక్కా కాలేజీలనే అమ్మేస్తున్నార్నారు. ఇకనైనా ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయ్నాన ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుశాంత్, సైఫ్ హుసేన్, జయసింహ, ఖలీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ హిసేవ కార్యక్రమం ప్రారంభం

**: కార్యక్రమానికి ముఖ్య అతిధుగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా**

**ఆత్మకూరు,సెప్టెంబర్19,ప్రభాతవార్త:** స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కమీషనర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమంను ప్రారంభించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఆరోగ్యాలు కాపాడుకునేవారవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను శుభ్ర పరుచుకునే విదంగా స్వచ్ఛత హీ కార్యక్రమంను పాటించే విదంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. చదువుతో పాటు పాఠశాలలను, కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే కొన్ని రోగాలు దూరమవుతాయని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాని విజయవంతం చేసేందుకు నేటి యువతరం ముందుకు వెళ్లి స్వచ్ఛత హీ కార్యక్రమాలు నిర్వహించే విదంగా ప్రజలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విర్మాంట్ ఏఈ ఓబులేసు, పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ, కళాశాల అద్యాపకురాలు పద్మావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివకుమారి, కళాశాల ప్రిన్సిపల్ జిష్ణునాగ్ విజయ , టిబి సూజర్ వైజర్ కల్లురి మస్తాన్నయ్య, ఎన్ఎస్ఎస్ కార్పోరేటర్ కృష్ణ, కళాశాల అద్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను రమేష్‌బాబును గౌరవంగా కలసిన ఏఐటియుసి నాయకులు

**ఆత్మకూరు,సెప్టెంబర్19,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలో జరిగిన సాదారణ బదిలీలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రమేష్‌బాబును సిపిఐ, ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ తాలుక అధ్యక్షులు అన్నలదాసు బీసన్న ఆధ్వర్యంలో గురువారం కార్యాలయంలో పూలపుష్పంతో గౌరవంగా కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్, అన్నలదాసు బీసన్నలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేవిదంగా కమీషనర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రాణాలకు తెగ్గించి విది నిర్వహణలో మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్న సేవలు మరవలేనివి అన్నారు. మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించి పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఈపిఎఫ్, తదితర అంశాలను మున్సిపల్ కమీషనర్ దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యమ్రకంలో ఏఐటియుసి నాయకులు చాంద్‌బాష, లల్లు, రాజు, నరసింహులు, ఎంవి.నాగన్న, నాగరాజు, దొరస్వామి, వసంతరాజు, రఫీక్, కటారి బాబు, కేజి.రోడ్డు హమాలీ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీవితబీమాపై అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు. జూన్19ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలో రావూస్ కళాశాలలో కామర్స్ విద్యార్థులకు జీవితబీమాపై అవగాహన సదస్సును గురువారం సీఈఓ తిరుమల రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులను ఉద్యేశించి తిరుమల రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ బికామ్ చదువుతున్న ఫస్ట్, సెకండ్, థర్డ్ ఇయర్ విద్యార్థులు జీవిత బీమాపై ఎల్‌ఐసి గురించి అవగాహన నిర్వహించారు. ఈకార్యక్రామానికి జీవిత బీమా అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ యు సంతోష్‌కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 1956 సెప్టెంబర్ 1న భారత ప్రభుత్వం స్థాపించిందని మన భారతదేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు సుమారు 24 కలవు ఇందులో ప్రభుత్వ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మాత్రమే అని మిగితావి ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు అన్నారు. కావునా ప్రతి ఒక్కరు ఎల్‌ఐసిని సంప్రదించి వాటి సేవలను తెలుసుకోని ప్రభుత్వం ఇస్తున్న రుణాలు, లైఫ్ ఇన్సూరెన్స్‌లు గురించి తెలిసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్సూ ్రెన్స్ కంపెనీ నిర్వహకులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద భాధితుల సహాయార్థం రూ.20 వేలు విరాళం

**నంద్యాల,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన వరద భాధితుల సహాయార్థం నంద్యాల పట్టణ సాయి యువసేన సంస్థ అధ్యక్షులు రవి తదితరులు సి.యం. రిలీఫ్ ఫండ్‌కు రూ. 20 వేల ఆర్థిక సహాయం చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా కు అందజేశారు.

## రైతుల కష్టన్ని రాబందుల పీకుతింటున్న కమిషన్ ఏజెంట్లు

**ఎమ్మిగనూరు. జూన్19ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు వ్యవసాయ మర్కెట్లో రైతులను నిలువునా దోపిడి చేస్తున్న రైతుల కష్టని రాబందుల పీకుతింటున్న కమిషన్ ఏజెంట్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు. ఈసందర్బంగా గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యలయం నందు విలేకర్ల సమావేశంలో కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటను కొంత మంది కమిషన్ ఏజెంట్లు కమిషన్ పేరుతో రైతుల కష్టన్ని రాబందుల పీకుతుటనారని దుకాణలకు తీసుకోని వస్తే సంచికి 10 నుండి 20 వరకు కమిషన్‌లు పోంది వారికి కావలసిన వారికి ఒప్పజెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏడాదికి రైతులు రూ 2కోట్లు అదనపు భారంపడుతుందని వారు అవేదన వ్యక్తం చేశారు. కావునా ఇప్పటికైన కమిషన్ల ఏజెంట్లను చేస్తున్న అక్రమాలను సంబందిత అధికారలు పర్యవేక్షించి తక్షణమే వారిపై చర్యలు తీసుకోని వారి లైసెన్స్‌లు రద్దు చేయాలని డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసనలు విడతల వారిగా చేపడతమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్‌యాదవ్, సమీవుల్లా, ఖాజా, మల్లికార్జున గౌడ్, సుంకన్న, నరసింహులు, రామాంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హాస్టల్‌లో వీక్లీ మెడికల్ క్యాంపు నిర్వహించాలి

**ఆదోని రూరల్,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**

ప్రతిఒక్క హాస్టల్‌లో వీక్లీ మెడికల్ క్యాంపులను నిర్వహించాలని డిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్,డివిజన్ కార్యదర్శి బాలులు అన్నారు. గురువారం పట్టణంలోని బిసి గర్ల్స్ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినీలు అస్వస్థతకు గురికావడంతో డిఎస్‌ఎఫ్,ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామరి ్శంచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒక అమ్మాయికి ఫిట్స్ రావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మరో అమ్మాయి ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు. ఎంతోమంది తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యార్థులను హాస్టల్‌లో వదిలి వెళుతుంటారని విద్యార్థులకు వార్డెన్ తల్లిదండ్రుల్లా ఉండి నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. ప్రతి హాస్టల్‌లో వీక్లీ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఎఫ్ నాయకులు డివిజన్ కార్యదర్శి నవీన్,వినీల్,ఎన్ఎస్‌యుఐ నాయకులు వంశీకిరణ్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపి పిఈటి,స్ జిల్లా కార్యదర్శి చందునాయక్‌కు ఘనసన్మానం

**తుగ్గలి,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్‌లో క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. అయితే ఈ క్రీడాపోటీలకు ఏపి,పిఈటి,స్ జిల్లా కార్యదర్శి,తుగ్గలి వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ తమ విద్యార్థులతో క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడల్లో పాల్గొన్న ఆయనకు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోని అన్ని పాఠశాలల పిఈటిలతో కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా ఏపి పిఈటి,స్ జిల్లా కార్యదర్శి చందునాయక్ మాట్లాడుతూ క్రీడల్లో ఓటమి భవిష్యత్తులో విజయానికి నాందిగా భావించి ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తిని పెంపొందించుకోవాలని దీనివల్ల శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వేణు,హనుమన్న రంగస్వామి,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషకారంతో రక్తహీనతను తగ్గించుకోవచ్చు

**బనగానపల్లె, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** పోషకారంతో రక్తహీనతను తగ్గించుకోవచ్చునని బనగానపల్లె ఐసీడీసీఎస్ సీపీడీవో బి.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. పోషణ మహోత్సవాల సందర్బంగా గురువారం పట్టణంలోని 8వ ఏడబ్ల్యు అంగన్‌వాడీ కేంద్రం నందు తల్లుల సమావేశం నిర్వహించడం జరిగిందని సీపీడీవో బి.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్బంగా ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ముఖ్యంగా సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చునన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, గర్భవతులు, బాలింతలు, 6సంవత్సరాల లోపు పిల్లలు మరియు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలలోపు మహిళలు, 11సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు యుక్త వయస్సు బాలికలు రక్తహీనత బారి నుండి బయటపడేలా ప్రతినెల సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ సి విటమిన్‌కు సంబంధించిన ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా చిరుధాన్యాలు వారంలో కనీసం ఐదు రోజులపాటు తీసుకోవాలన్నారు. పిల్లల్లో రక్తహీనత వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి తరుచుగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆకుకూరలు ప్రతి రోజు వాడాలన్నారు. పట్టణంలోని జెడ్పీహెచ్ హైస్కూల్ నందు హెడ్‌మాస్టర్ ఆధ్వర్యంలో యుక్తవయస్సు బాలికలకు హెచ్‌బీ టెస్ట్‌లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.లక్ష్మిశైలజ, ఎల్ఎంహెచ్‌పీ మంజుల, మేరమ్మ, శోభ, మద్దిలేటమ్మ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, మహిళలు, యుక్తవయస్సు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది సీతారాం ఏచూరి

**దేవనకొండ,సెప్టెంబరు 19,ప్రభాతవార్త**

భారతదేశ రాజకీయాల్లో పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది,పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,మాజీ విద్యార్థి సంఘం నాయకులు,మాజీ సర్పంచ్ ఉచ్చీరప్ప,వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు,సిపిఐ మండల కార్యదర్శి నరసరావు,మాజీ రైతు సంఘం నాయకులు ఉప్పర నరసప్పలు పేర్కొన్నారు. గురువారం దేవనకొండలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ స్థానిక మూగితాత ఆవరణలో జరిగింది. పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ దేశం గరి ్వంచదగ్గ నాయకుడు సీతారాం ఏచూరి అని రాజకీయాలు ఏమైనా సమస్యల ప్రాతిపదికన చట్టసభల్లోనూ అలాగే పార్లమెంట్ బయట అణగారిన వర్గాల కోసం భారత రాజ్యాంగం విలువల కోసం,రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం,రాజ్యాంగ పరిరక్షణకై కట్టుబడి పనిచేశారని పేర్కొన్నారు. సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన దళిత,గిరిజన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిషలు పోరాడిన వ్యక్తి సీతారాం ఏచూరి అని పేర్కొన్నారు. వివిధ భావాలు,సిద్దాంతాలు ఉన్న రాజకీయాల్లో అందరిని కలుపుకుని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉమ్మడి పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఆ పార్టీ ప్రజాసంఘాల నాయకులు అశోక్,నూరి,యూసుఫ్‌భాషా,మహబూబ్ భాషా,బజారి,గాజుల శ్రీనివాసులు,లక్ష్మిరెడ్డి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెగులు వ్యాధి నిర్ధారణ వ్యవస్థ...

**-ఏఓ పవన్ కుమార్**

**వెలుగోడు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం మోత్కూరు, మాధవరం గ్రామాల్లో రైతులు సాగుచేసిన పసుపు, వరిలో తెగులు వ్యాధి నిర్ధారణ వ్యవస్థను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, నంద్యాల డిఆర్సి ఏఓ హేమలత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏఓ పవన్ మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటల్లో పురుగు ఉనికిని చీడపీడల ఉధృతి మరియు వ్యాధి నిర్ధారణ పిడిఎస్ఎస్ యాప్ ద్వారా క్షేత్రస్థాయి నుండి ప్రభుత్వానికి నివేదిక అందుతుందని తెలిపారు. యాప్ ద్వారా వచ్చిన సమాచారాన్ని డిఆర్సీ వారు పరిశీలించి ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్శిటి శాస్త్రవేత్తలకు అందజేస్తారు. మరల శాస్త్రవేత్తలు వ్యాధికి తెగులుకు సస్యరక్షణ చర్యలు అంతరజాలంలో తెలియజేస్తారు. ఈకార్యక్రమంలో ఏఓ పవన్ కుమార్, డిఆర్సీ ఓ హేమలతతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగలింగం, రైతులు సాయిరెడ్డి, సుధాకర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషిచేస్తా

**-కర్నూలు మార్కెట్‌కు తిరిగిరావడం ఆనందంగా ఉంది**

**-కర్నూలు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్ సెలెక్షన్ గ్రేడ్ కార్యదర్శిగా ఆర్ జయలక్ష్మీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం వ్యవసాయ మార్కెట్ నుండి కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు బదిలీ అయ్యారు. ఇందులో భాగంగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలతో పాటు గిట్టుబాట ధరను పొందేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను అమలు చేస్తామన్నారు. తమ మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తానని ఆమె తెలిపారు. మార్కెట్ అధికారులు, కమిషన్ ఏజెంట్లు, సిబ్బంది పూల బొకెలతో అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్శి రెహమాన్, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, నగేష్, మార్కెట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం సాధించే దిశగా అడుగులు వేయాలి - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- విద్యార్థి దశ దిశ మార్చేది ఇంటర్మీడియేట్
- విద్యార్థులకు జ్ఞానంతోపాటు లోకజ్ఞానం కూడా ముఖ్యమే
- విద్యార్థులు చెడు స్నేహాలు చేసి అల్లరిపాలు కాకూడదు
- విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి
- త్వరలోనే జూనియర్ కళాశాల రూపురేఖలు మారుస్తాం



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** విద్యార్థిని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసు కుని అందుకు అనుగుణంగా అడుగులు ముందుకు వేయాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ రాజారెడ్డికి ప్రిన్సిపాల్ రాజిక ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహిచడం మంచి సాంప్రదాయమన్నారు. ఈ మేరకు సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సే న్హపూర్వక వాతావరణంలో అందరు కలిసిమెలసి తమ అభిప్రాయాలను పంచుకునేం దుకు ఒక వేదికలా ఈ ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియేట్ చాలా కీలకమై ందని విద్యార్థి దశ, దిశ మార్చేది ఇంటర్మీడి యేటేనన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదు వుతూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసు కోవాలని బీసీ రాజారెడ్డి సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాల్లో నిలబడితే మీ తల్లిదండ్రులు ఎంతగానో సంతోషిస్తారన్నారు. చాలా మందికి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యను బోధించరనే చిన్నపాటి అపోహ ఉందని అది వీడాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నిర్బంధ వాతావరణంలో విద్యను బోధిస్తారని అయితే ప్రభుత్వ పాఠశాలల్లో స్వేచ్ఛ వాతావరణంలో విద్యను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కడ కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునన్నారు. అలాగే చదువుకున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉండవని కావునా యువత స్కిల్ డెవలప్‌మెంట్ పై దృష్టిసారించి అందుకు అనుగుణంగా జీవనోపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు పుస్తకాలు, దినపత్రికలను చదవడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో యువత ముఖ్యంగా సెల్‌ఫోన్లకు బానిసలవుతుండడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని బీసీ రాజారెడ్డి సూచించారు. మానవ మేధస్సు కంటే టెక్నాలజీ గొప్పది కాదని కావునా ప్రతిఒక్కరు తమ మెదడుకు పదును పెట్టాలన్నారు. మానవ మెదడులో నిక్షిప్తమైన సమాచారం వారు చనిపోయేంతవరకు ఉంటుందని, ఇంటర్నెట్ సదుపాయం ఉంటేనే టెక్నాలజీ పనిచేస్తుందని తెలియజేశారు. సెల్‌ఫోన్‌లో మంచి, చెడు రెండు ఉంటాయని మంచిని మాత్రమే ఉపయోగించు కోవాలని సూచించారు. సంస్కృతిక, సంప్రదాయాలకు భారతదేశం పుట్టినిల్లులాంటిదని కాని మనలోని లోపాలే మనకు శాపాలుగా మారి వాటిని దూరం చేస్తున్నామన్నారు. విద్యార్థి జీవితంలో ఎంజాయ్‌మెంట్ ఒక భాగం మాత్రమే కావాలి తప్ప తమ జీవితాన్ని అల్లరిపాలు చేసే ఆనందం అవసరంలేదన్నారు. మీలోని ప్రతిభను మీరే గుర్తించి అందుకు అనుగుణంగా మంచి మార్గం ఎంచుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా బనగానపల్లె పట్టణానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకువచ్చిన కీ.శే.లాయర్ కాట్రెడ్డి మద్దిలేటిరెడ్డి సేవలను ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అలాగే ఆయన చిత్రపటాన్ని కళాశాలలో ఉంచాలని బీసీ రాజారెడ్డి కోరారు. అదే విధంగా తమ సోదరుడు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఇదే కళాశాలలో విద్యను అభ్యసించి ఎంతో ఉన్నత స్థానానికి చేరుకున్నరన్నారు. కళాశాల సమస్యలను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే కళాశాల రూపురేఖలు మారుస్తామని బీసీ రాజారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా డీఐఈవో సునీత, బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, నాయకులు నుసి విష్ణువర్దన్‌రెడ్డి, మల్లారెడ్డి, బత్తుల భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 23నుండి స్కూల్ గేమ్స్‌ఫెడరేషన్ మండల స్థాయి క్రీడలు

**నందికొట్కూరు,సెప్టెంబరు 19,(ప్రభాతవార్త) :** ఈ నెల 23 నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నందికొట్కూరు మండల స్థాయి క్రీడలు దామగట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి పి.సుభాన్ తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల క్రీడాకారులు ఈ మీట్ కమ్ సెలక్షన్స్‌లో పాల్గొనాలని, వ్యాయామోపాధ్యాయులు అందరుసమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని కోరారు. కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్,యోగా,చెస్, అథ్లెటిక్స్ మొదలగు క్రీడాంశాల్లో ప్రస్తుత ఎస్.జి.ఎఫ్. నియమ నిభంధనల అనుసరించి నిర్వహించ బడుతాయని, 23న అండర్ 14/17 బాలురకు మాత్రమే నిర్వహిస్తామని అలాగే 24న అండర్ 14/17 బాలికలకు మాత్రమే నిర్వహిస్తామని మండల కో-ఆర్డినేటర్ వీరన్న తెలిపారు.క్రీడాకారులకు శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం ద్వారా భోజన వసతి కల్పిస్తున్నట్లు ఎస్జిఎఫ్ క్రీడల నిర్వాహక కార్యదర్శి సుంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనితజీవన్, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశం వ్యవసాయంతో పాటు పశుపోషణలో కూడా అభివృద్ధి సాధించాలి

- వెటర్నరీ అసిస్టెంట్లు కార్తీక్,జిలాన్

**హొళగుంద,సెప్టెంబరు 19,(ప్రభాతవార్త) :** మన దేశం వ్యవసాయంతో పాటు పశుపోషణలో కూడా అభివృద్ధి సాధించాలని వెటర్నరీ అసిస్టెంట్ కార్తీక్,జిలాన్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని బొమ్మగుండనహళ్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మన యొక్క జీవనోపాధులు కూడా పెంచుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం గొర్రెలు,మేకలకు రోగనిరోధక శక్తి తగ్గి జ్వరం,దగ్గు,సీజనల్ వ్యాధులు వస్తున్నాయని పశుపోషకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందుగానే రిలయన్స్ ఫౌండేషన్,ఆర్డిప్ సంస్థ అవగాహన మరియు శిక్షణలు ఏర్పాటు చేసి మెలకువలు,జాగ్రత్తలు తెలియజేస్తున్నారన్నారు. రోగ నిరోధక శక్తి పెంచడానికి ఉచితంగా ఇదివరకే దాన పంపిణీ చేశామని ఆర్డిప్ సంస్థ కార్యకర్త నాగరాజు తెలిపారు. మిగతా ఏమైన సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నం.18004198800ను సంప్రదించాలన్నారు. ప్రస్తుతం గొర్రెలు,మేకలకు గాలికుంటు జ్వరం,దగ్గు,నీరసం,మేత బాగమేయటానికి మందులు ఇంజక్షన్ రూపంలో వేయడం జరిగిందని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్స్ శేఖర్,వని కేరప్ప,గొర్రెలు,మేకల రైతులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

**పాములపాడు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః**

క్షయవ్యాధిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని డిపిఎంఓ వెంకటేష్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుష్టువ్యాధిపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ట వ్యాధి లక్షణాలు, వ్యాపించే విధానం, చికిత్స గురించి వివరించినట్లు పేర్కొన్నారు. వ్యాధిగ్రస్థుల పట్ల ఎటువంటి వివక్ష చూపించరాదని చర్మంపై ఎటువంటి స్పర్శలేనిచో, మచ్చలు ఉన్న వెంటనే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లిఖార్జున, అధ్యాపకులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అంధత్వ నివారణ కార్యక్రమం

**గడివేముల, సెప్టెంబర్19, ప్రభాతవార్త;**

గడివేములలోని ఆదర్శ పాఠశాలలో గురువారంనాడు డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అంధత్వ నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 15 మంది విద్యార్థులకు కంటి పరీక్షల్లో లోపాలను గుర్తించి వారికి కంటి అద్దాలను ఇవ్వడానికి సిఫారసు చేశామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడారు. కంటి పట్ల జాగ్రత్తలు పాటించాలనా్రు. తగు సలహాలు, సూచనలు తెలియజేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు వైద్య బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, ఏఎన్ఎం భారతి, ఆశావర్కర్లు ఆశాబి, విజయ పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

**పాములపాడు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని ఎంపీడిఓ గోపికృష్ణ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఎంపీడిఓ గోపికృష్ణ, ఈఓఆర్డీ గంగాధర్, టిడిపి నాయకులు ముడియాల వెంకటసుబ్బారెడ్డిలు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీడిఓ గోపికృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, టిడిపి నాయకులు లింగాల జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల రాష్ట్రస్థాయి వర్క్‌షాపును జయప్రదం చేయండి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో 22-09-2024 ఆదివారం కర్నూలులో నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి వర్క్‌షాపును జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా కార్యదర్శి మీనిగ రామకృష్ణ పిలుపునిచ్చారు. వాల్మీకి బోయ జాతి ఎస్టీ సాధన కోసం మోసపోయిన వాల్మీకి జాతి కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం మన భావితరాల కోసం మన వైఖరి మారాలి. వృత్తిలేని వాల్మీకి బోయలకు విద్యయే వృత్తి. దాన్ని సాధించుటకు ఎస్టీయే మన ఆయుధం. వాల్మీకి బోయలకు ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని మరియు అన్నివిధాలుగా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మైదాన ప్రాంత (నాన్ ఎజెన్సీ)వాల్మీకి బోయలకు ఆర్టికల్ 14, 15 16,29(1), 342, 371 (డి) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. కావునా వాల్మీకి బోయలు కోల్పోయిన రాజ్యాంగ హక్కులు సంక్షేమం, అభివృద్ధి, సాధికారత కోసం మన డిమాండ్స్ పైన వాల్మీకుల చర్చ సమావేశం కర్నూలు జిల్లా పరిషత్ హాల్ నందు నిర్వహిస్తున్నారని అన్నారు. వాల్మీకులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

**పాములపాడు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** గ్రామంలో పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అని స్వచ్ఛ భారత్ మండల కో-ఆర్డినేటర్ చెంచయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వేంపెంట గ్రామ సచివాలయ అవరణలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, చెత్త దిబ్బలను తొలగించి శుభ్రం చేశారు. ఈసందర్భంగా చెంచయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటి అవరణలో కూడ పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని వారన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్స్‌లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**హాలహర్వి, సెప్టెంబర్19, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీఓ చంద్రమౌళేశ్వరగౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్విలో పొదుపు సంఘం సభ్యులతో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి వ్యాధులు దరి చేరవన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎస్‌జీఎఫ్ఐ మండలస్థాయి క్రీడా పోటీలు

**గడివేముల, సెప్టెంబర్19, ప్రభాతవార్త;** ఎస్‌జీఎఫ్ఐ గడివేముల మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం, శనివారం గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం విక్టర్ ఇమ్మానియేల్, మండల కో ఆర్డినేటర్ భుజంగరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 నుంచి 17 సంవత్సరాల్లోపు (పాఠశాల విద్యార్థులకు మాత్రమే) ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల బాల బాలికలకు క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 20వ తేదీన 14 నుంచి 17 సంవత్సరాల్లోపు బాలురకు, 21వ తేదీన 14 నుంచి 17 సంవత్సరాల్లోపు బాలికలకు ఏడు రకాల క్రీడాంశాలు (కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్ మరియు అథ్లెటిక్స్) పోటీల్లో ఎంపిక కాబడడిన క్రీడాకారులు పాణ్యం నియోజకవర్గస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గనేందుకు అర్హులని చెప్పారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల క్రీడాకారులను సరైన ధ్రువ పత్రాలతో పోటీల్లో పాల్గొనేలా చూడాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు.

## జిల్లాలో 96 మంది ప్రభుత్వం ఉద్యోగులకు మెమోలు

**నంద్యాల,సెప్టెంబరు 19,ప్రభాతవార్తప్రతినిది :** రాష్ట్ర ప్రభుత్వంలో చేపట్టిన స్వచ్ఛతహీ సేవా ర్యాలీలో పాల్గొనకపోవడంతో జిల్లాఓ 96 మందికి చార్జి మెమోజాలు జారీ చేసినట్లు సమాచారము అందులోబాగంగా 26 మంది మున్సుపల్ సిబ్బందికి 70మంది సచివాలయ సిబ్బందికి ఈ మెమోలు జారీ చేసినుట్లు సమాచారముప్రారంభము రోజు మున్సుపల్ కమీషనర్ నిరంరెడ్డి అద్వర్యంలోజరిగిన ర్యాలీలో జిల్లా కలెక్టరు రాజకుమారి పాల్గొన్నారు. ర్యాలీలో మున్సుపల సిబ్బంది సచివాలయ సె క్రటరీలు పాల్గొనక పోవడముతో మెమోలు ఇచ్చినట్లు సమాచారము.

## 22 న వాల్మీకుల రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త: ఈ** నెల 22న ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో కర్నూలులో జిల్లా పరిషత్ హాలులో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా కార్యదర్శి మీనిగ రామకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం కొత్తపల్లి మండలం లింగాపురం గ్రామంలో వర్క్‌షాప్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వాల్మీకి బోయ జాతి ఎస్టీ సాధన కోసం , పిల్లల భవిషత్తు కోసం పోరాడాలని, బోయలలో ప్రధానంగా విద్యలో రాణించాలని, వాల్మీకి బోయలకు ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలి, అన్ని విధాలుగా రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## క్రియాశీలక సభ్యులకు జనసేన పార్టీ అండగా నిలుస్తుంది..

**ఆదోని,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** క్రియాశీలక సభ్యులకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని జనసేన పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు యం తాహెర్‌వలి,మలిశెట్టి రేణువర్మలు అన్నారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ నెట్టేకల్లు గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వడ్ల సత్యనారాయణ తన వృత్తి ఆధారంగా ప్రమాదం జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25,048లు చెక్కు రూపంలో అందించడం జరిగింది. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆదోని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ మల్లప్పకి పంపించడం జరిగిందన్నారు. ఈ చెక్కును స్థానిక కార్యాలయంలో భాదిత కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు అండగా నిలుస్తుందని ఎలాంటి సంఘటన జరిగినా పార్టీ నాయకత్వానికి మరియు కార్యాలయానికి సంప్రదించి విషయం తెలియజేస్తే పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియజేసి వాళ్లకు కలిగిన సమాధానానికి వైద్య ఖర్చుల నిమిత్తం స్పందిస్తుందన్నారు. లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షలు స్పందిస్తూ వాళ్ల కుటుంబానికి భరోసాగా నిలుస్తుందన్నారు. సీనియర్ నాయకులు గాజుల రాజశేఖర్,మండల నాయకులు పులిరాజు,లోకేష్,ప్రకాష్, జయరాం, చిరుత,రాజశేఖర్,ఉరుకుందు,వెంకటేష్,గోపాల్,మల్లికార్జున,భాష తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎంఈఓ

**పగిడ్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో గురువారం స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి పోటీలను ఎంఈఓ -1, పి.సుభాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడాపోటీలలో గెలుపు ఓటములు సహజమని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులు నైపుణ్యంతో పోటీలో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకుని రావాలనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. అండర్ -14, బాలుర విభాగానికి సంబంధించి కబడీ, ఖో-ఖో, వాలీబాల్, షెటిల్, చెస్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా అండర్ -17 విభాగానికి సంబంధించి కబడీ, ఖో-ఖో, వాలీబాల్, షెటిల్, చెస్, ఐదు అంశాలకు సంబంధించిన పోటీలు నిర్వహించారు. శుక్రవారం బాలికలు అండర్ -14, అండర్ -17 విభాగాలకు మండలస్థాయిలో కబడీ, వాలీబాల్, ఖో-ఖో, షెటిల్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. 19నుండి 20వరకు పోటీలను నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందనీ మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ తెలిపారు. ఈ మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఎంఈఓ -2, మురళీమోహన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు, మోడల్ స్కూల్ సీనియర్ లెక్చరర్ సి.వెంకటేశ్వర్లు, మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కృష్ణ, పీడీలు వెంకటేష్, శ్రీధర్‌కుమార్, చంద్రమోహన్, కోచ్ విక్రమ్, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం..

- ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు

**తుగ్గలి,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకుని రాణించేందుకు కృషి చేయాలని ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్ క్రీడా మైదానంలో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల,గురుకుల,కెజిబివి,ఆశ్రమ పాఠశాలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాల,బాలికలకు యు-14,యు17 విభాగాల్లో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు, విద్యాకమిటీ చైర్మన్ షేక్ అమీనా బేగంలు రిబ్బన్ కత్తిరించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని అపజయాలు ఎదురైనప్పుడు ఏమాత్రం కుంగిపోకుండ విజేతల నుండి స్ఫూర్తిని పొందుతూ తమ నైపుణ్యాన్ని మరింతగా మెరుగుపరచుకుంటే భవిష్యత్తులో తప్పనిసరిగా విజయాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చందునాయక్,హనుమన్న,వేణు, రంగస్వామి, కెజిబివీ,గురుకుల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వశక్తితోనే మహిళకు సంరక్షణ కలుగుతుంది..

- ఎబివిపి ఆధ్వర్యంలో మహిళా సంరక్షణపై సదస్సు..

**కోసిగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

నిరంతరం మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అరాచకాలను ఎదుర్కొనేందుకు మహిళలే స్వశక్తితో ప్రతిఘటించాలని, భయంతోవెనుకడుగు వేయరాదని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి పిలుపునిచ్చారు..గురువారం కోసిగిలోని బాలికల ఉన్నత పాఠశాలలో అఖిల భారత విద్యార్థి పరిషత్ కోసిగి శాఖ ఆధ్వర్యంలో మహిళా సంరక్షణ సదస్సును నిర్వహించారు.ముందుగా అందరు కలసి అక్కడే ప్రతిష్టించిన సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వాలన చేసారు..ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్రిస్వామి ముఖ్య అతిధిగా హాజరైన ఈ సదస్సులో పాఠశాల హెచ్ఎం.నాగేశ్వరి, ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిదేవిలు అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా హాజరైన బాలికలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేలా చైతన్యవంతులు కావాలన్నారు..బాలికలు ఈలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండి మహిళలపై జరుగుతున్న అసాంఘీక కలాపాలను ప్రతిఘటించాలన్నారు.. కాగా చట్టంలో అనేక రకాలైన కఠిన సెక్షన్‌లు ఉన్నప్పటికి కూడా దుండగులు మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారన్నారు..వారి వికృత చేష్టాల ద్వారా సమాజాన్ని భ్రష్టు పట్టిస్తు అమ్మలలాంటి మహిళలను అభాసుపాలు చేస్తున్నారని ఆవేదనవ్యక్తం చేసారు.. ఈలాంటి దుండగులను ముందుగానే గుర్తించి తనను తాను సంరక్షించుకోవాల్సి ఉంటుందన్నారు.. ఇందుకోసంఅందరు ఐక్యమత్యంతో మెలిగి ఎక్కడైన మహిళలకు అన్యాయం జరిగితే అందరు కలసికట్టుగా అండగా నిలిచి అందుకుపాల్పడిన వ్యక్తికి శిక్ష పడేలా చట్టానికి అప్పగించేలా సాహసం చేయాలని సూచించారు..భారతదేశంలో మహిలకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయంటూ బాలికలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు..అనంతరం మహిళ పోలీసు దేవి మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై ఏమిటనేది తెలియజేసారు..అనంతర ఏబివిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూఅఖిల భారత విద్యార్థి పరిషత్ మిషన్ సాహసి అనే కార్యక్రమాలను చేపట్టి బాలికల్లో చైతన్యవంతం తీసుకొస్తూ విద్యార్థుల్లోదాగి ఉన్న శక్తిని నింపేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏపి మోడల్ స్కూల్ ప్రతినిధి సిద్దారెడ్డి, సీనియర్ పాత్రికేయులు కొమ్మురామన్న, ఏబివిపి కార్యకర్తలు విజయ్, సోము, భాస్కర్‌నాయుడు, లక్ష్మన్న, వినోద్, వీరేష్, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాల పరిసర దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** పాఠశాల పరిసర దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి ఎస్ఐ కేశవ దుకాణాదారులకు హెచ్చరించారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల పరిసరాలో కిరాణా దుకాణాల్లో తనిఖీచేసి బీడి, సిగరెట్ అమ్ముతున్న నలుగురు దుకాణాదారులకు రూ.800లు జరిమాన విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏవరైనా బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్లు, బీడిలు అమ్మినవారిపై పొగాకు నియంత్రణ చట్టం ప్రకారం జరిమాన విధించబడుతుందన్నారు. ప్రజా రవాణా విద్యాస్థలాల ప్రదేశాల్లో ధూమపానం చట్ట విరుద్దమన్నారు.

## దళిత కులానికి న్యాయం చేయండి

**మద్దికెర,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** దళిత కులానికి న్యాయం చేయాలని రాష్ట్ర ఏపి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సువర్ణ రాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మద్దికెర మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి దళితులు ఇంటి స్థలాల కోసం పోరాటం కొనసాగిస్తున్నారన్నారు. కావున సిఎం చంద్రబాబునాయుడు,నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబులు దళితుల కోసం ఇంటి స్థలాలు కేటాయించి వారి యొక్క గుండెలలో దళితుల స్థానాన్ని గుర్తుండేలా చేయాలన్నారు. జిల్లా తెదేపా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు,సుభాష్ చంద్ర, చంద్రశేఖర్‌గౌడ్,టైలర్ హరి,రంగయ్య,చెన్నంపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆ భూమిపై సర్వ హక్కులు మావే..

:-బాలప్ప భూమిపై రిజిస్టర్ ఆఫీసులో ఎలాంటి రెడ్ మార్కు లేదు..

:-అసత్య ఆరోపణలు మానుకోవాలి: భూ యజమానులు..

**కోసిగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** కోసిగి పట్టణం సమీపంలోని రైల్వే గేట్ వద్ద నున్న బాలప్ప భూమి సర్వే నంబరు 443/431ఏ ఉన్న 12.50 ఎకరాల భూమిపైసర్వ హక్కులు తమవేనని ఈ భూమి వస్తున్న ఆరోపణలు అన్ని అసత్యమేనని, ఎలాంటి నిజం లేదని భూ హక్కుదారులు సుమంతరావు కోడలు రమాదేవి, రఫిక్ అహ్మద్ భార్య ఫరియత్ షహీన్‌లు తెలిపారు..గురువారం వారు కోసిగిలో విలేకర్లతో మాట్లాడుతూ కోసిగి పంచాయతికి సంబందించి సర్వే నంబరు 443/431ఏలో ఉన్న పండెండున్నర ఎకరాల భూమి తమదేననిగతంలోనే తాము అధికార పూర్వకంగా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకున్నామన్నారు.. ఇందుకు సంబందించిడాక్యువమెంట్లు 3203/2020 నెంబర్లను చూపించారు.. దీంతో తాము సర్వహక్కులను పొందినట్లు తెలిపారు.. కాగా ఇదేభూమికి సంబందించి వసంతరావు అనే వ్యక్తి ఇదే భూమి తనదేనంటూ కోర్టు వెళ్లడం జరిగితే కోర్టు నిజానిజాలు పరిశీలించివసంతరావు కేసును కొట్టివేయడం జరిగిందన్నారు..దీంతో తామే ఆ భూమిపై సర్వ హక్కులు పొందామన్నారు..మా ఆస్తినిమేము విక్రయం జరుపుతుండడం జరిగిందన్నారు..ఇది ఓర్వలేని వసంతరావు అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, కోసిగిప్రజలు ఈ ఆరోపణలు నమ్మరాదని తెలిపారు.. అంతేకాక కోసిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ భూమిపై ఎలాంటి రెడ్‌మార్కులు లేదని వారు తెలిపారు..ఈ సర్వే నంబరులోని భూమిని ఎవరైన కొనుగోలు చేసుకుని నిర్భయంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరాలు ఉండవన్నారు..తమ భూమి అసత్య ఆరోపణలు చేసిన వారిపై పోలీసులకుఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు..

## ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని మార్చాలి

**ఆదోని,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** పట్టణ శివారులో శిథిలావస్థకు చేరుకున్న ఎస్‌సి బాలుర కళాశాల విద్యార్థుల వసతి గృహాన్ని తక్షణమే వేరే భవనంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే భవనం మరమత్తుల కోసం గతంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. మరమత్తులు కాకుండ ప్రస్తుతం భవన నిర్మాణం పటిష్టంగా చేపట్టి ప్రమాదాలు జరుగకుండ జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు శశిధర్,దేవరాజ్,గణేష్,యశ్వంత్,ప్రతాప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు హాకీ స్టిక్స్ పంపిణీ

**దేవనకొండ,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో చదివి క్రీడల పట్ల ఆసక్తి ఉండి రాష్ట్ర స్థాయిలో హాకీ క్రీడ ఆడిన విద్యార్థులు పెద్దయ్య,ప్రభాకర్,విజయానందం,ప్రతాప్,గోపాల్,శివ,ఖాజా,భీమయ్య,జయరాముడులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోసం వారు కూడా మాలాగా రాష్ట్రస్థాయిలో హాకీ ఆడాలనే ఉద్దేశ్యంతో సొంత ఖర్చుతో హాకీ స్టిక్స్ కొని గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో హాకీస్టిక్స్ విద్యార్థిని,విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే పాఠశాల మాజీ కమిటీ చైర్మన్ చిన్న వెంకప్ప విద్యార్థుల కోసం హాకీ బాల్స్‌ను కొనివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ హాజరై క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ మొదటగా పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రస్తుతం హాకీ స్టిక్స్ తీసుకున్న క్రీడాకారులు మంచిగా శిక్షణ పొంది మండల,జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి పాఠశాల,తెర్నేకల్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ కృష్ణమూర్తి,కమిటీ చైర్మన్ ఉప్పర వీరేష్,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,ఉప సర్పంచ్ భర్త బెల్లు ఈరన్న,మాజీ ఎంపిటిసి చాప ఈరన్న,మాజీ కమిటీ చైర్మన్ చిన్న వెంకప్ప,వైసిపి నాయకులు వెంకటరాముడు,ఏసేపులు పాల్గొన్నారు.

## వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి

**నంద్యాల,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి నెల ఒక్కింటికి రూ. 3 వేలు పొందుటకు నిరుద్యోగ వేద పండితులు ఈ నెల 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చునని జిల్లా దేవదాయశాఖ అధికారి ఎస్.మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లాలో వేద విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారు నిరుద్యోగ భృతిని పొందుటకు వేద విద్య(క్రమాంత ఆపై కోర్సులు చదివిన వారు) సర్టిఫికెట్లు నఖలు, ఆధార్ కార్డునఖలు, మరియు ఏ విధమైన ఉద్యోగం చేయుట లేదనే స్వీయ పత్రంతో వారి దరఖాస్తులను జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మధాయశాఖ,నంద్యాల వారి కార్యాలయంలో 26.09.2024 లోపు సమర్పించాలని ఆయన తెలిపారు.

## పగిడ్యాలలో3వ రోజు స్వచ్ఛతా హీసేవ కార్యక్రమం

**పగిడ్యాల, సెప్టెంబరు 19,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పగిడ్యాలలో మూడవరోజు స్వచ్ఛతాహీసేవ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలు , పబ్లిక్ ప్రదేశాలలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛతహీసేవ ప్రతిజ్ఞ చేయించారు. మ్యాప్స్‌పై ఇండియా ను ఉపయోగించి చెత్త దిబ్బలను గుర్తించి తొలగించడం, పారిశుద్ధ్యకార్మికులను గుర్తించి ప్రభుత్వపథకాలలో వారిని అనుసందానం చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, అధ్యక్షతన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమమునకు ప్రత్యక అధికారి మురళీమోహన్‌రెడ్డి,ఎంఈఓ -1, పి.సుభాన్, స్థానిక జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు, మోడల్‌స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు,గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది. అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిదులు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**అవుకు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః**

అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు గురువారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావని పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బయట తయారుచేసిన జంక్‌ఫుడ్ తినడం వల్ల అసిడిటి, క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. కురగాయలు, ఆకుకూరలు, పండ్లు, కోడి గ్రుడ్లు, పాలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. అదేవిధంగా అన్ని పోషకాలు కలిగిన మొలకెత్తిన గింజలు రోజు తినడం ద్వారా చదువులో, ఆటపాటల్లో రాణిస్తారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, హెల్త్ స్టాఫ్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు రూపొందించండి

**– జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా**

**కర్నూలు సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, విద్య, వైద్య తదితర రంగాల్లో 15 శాతం వృద్ధిరేటు సాధించేలా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు సంబంధించిన జిల్లా మండలస్థాయి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అధికారులను అదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్‌లో స్వర్ణాంధ్ర 2047 జిల్లా మండల స్థాయి ప్రణాళిక రూపకల్పనపై జిల్లా అధికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా జిల్లా మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను అదేశించారు. 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ఈప్రణాళికలు ఉండాలని కలెక్టరు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పరిశ్రమలు, మానవ వనరులు, వైద్యవిధానం నైపుణ్యం అభివృద్ధి లక్ష్యాలు సంక్షేమం తదితర శాఖల్లో అచరణ సాధ్యం అయ్యేవిధంగా మరింత అభివృద్ధి సాధించే ప్రణాళికలు ఉండాలన్నారు. టమాట, ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు మార్కెటింగ్ అవకాశాలు పెంపొందించడం విద్యారంగంలో జీరో డ్రాప్ ఔట్స్, రక్తహీనత తగ్గింపు, అక్షరాస్యత పెంపు తదితర అంశాలతో అభివృద్ధి ఎలా సాధించవచ్చని అలోచించి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టరు అదేశించారు. మండలస్థాయిలో ప్రణాళికలను ఏవిధంగా రూపొందించాలని అనే అంశంపై సిపిఓ, జడ్పీ సిఈఓ, మండల స్పెషల్ అఫీసర్లు ఎంపీడిఓలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టరు అదేశించారు. 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతిశాఖ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టరు అదేశించారు. రాష్ట్రస్థాయి నుండి స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పంపిస్తారని దానిపై జిల్లాలో రైతులు పారిశ్రామిక వేత్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులతో చర్చించడం జరుగుతుందని కలెక్టరు పేర్కొన్నారు. తొలుత కలెక్టరు శాఖల తొలి 100 రోజుల్లో సాధించిన ప్రగతి గురించి శాఖల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. సెప్టెంబర్ 19 నుంచి వచ్చే 100 రోజులకు మళ్లీ లక్ష్యాలను నిర్ణయించుకొని వాటిని సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను అదేశించారు. ప్రణాళికలను రూపొందించేటప్పుడు అయా శాఖల కార్యక్రమాలు అచరణ సాధ్యంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు కలెక్టరు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టరు డా.బి నవ్య, డిఆర్వో చిరంజీవి, సిపిఓ హేమ ప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు కోరుకున్న పాలనకు నేటితో 100రోజులు..!

## – ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్

**ఆలూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

ప్రజలు కోరుకున్న పాలనకు నేటితో 100రోజులు పూర్తవుతుందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆరు మండలాల పర్యటన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100రోజుల పాలనలో సాధించిన విజయాలు, తెదేపా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అలాగే వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆరు మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. టిడిపి నాయకులు, మిత్రపక్ష పార్టీలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ప్రతి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు.

**నేటి నుండి టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ పర్యటన :**

నేటి నుండి ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆయా మండలాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 20న శుక్రవారం హాలహర్వి, 21న శనివారం ఆలూరు మండలంలో మొలగవల్లి గ్రామం, 22న ఆదివారం పెద్దహోతూరు, 23న సోమవారం ఆస్పరి మండలం హాలిగేర, 24న మంగళవారం హొళగుంద, 25న బుధవారం దేవనకొండ, 26న గురువారం చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామంలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల కన్వీనర్లు, తెదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి, నందమూరి, నారా, బివిజి అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# దళిత మహిళ గోవిందమ్మను పరామర్శించిన సబ్‌కలెక్టర్



**ఆదోని, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

దళిత మహిళ గోవిందమ్మను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం పరామర్శించారు. పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో గత వారంరోజుల క్రితం దళిత మహిళ గోవిందమ్మను విచక్షణరహితంగా కొట్టడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో భాదితురాలిని సబ్‌కలెక్టర్ పరామర్శించి వైద్యులను ఆమె ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం తరుపున రావాల్సిన పరిహారాన్ని త్వరితగతిన అందేటట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండ పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. దాడికి పాల్పడిన వారిని పూర్తిస్థాయిలో విచారణ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల నందవరం గ్రామానికి చెందిన కొమ్ము నారన్న కుమారుడు కొమ్ము రమేష్(28) అప్పుల బాధ తాళలేక మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మృతుడు కొమ్ము రమేష్ గ్రామంలో రూ.8.50లక్షలు అప్పు చేశాడని ఆ అప్పును తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురికావడం జరిగిందన్నారు. దీంతో నందవరం గ్రామ శివార్లలోని పొలాల్లో మునగ చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందడం జరిగిందన్నారు. కొమ్ము రమేష్ గత మూడు రోజుల నుంచి ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించలేదని చివరకు ఉరివేసుకుని మృతి చెందాడని మృతుడి భార్య చౌడేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

# గర్భవతులు పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలి

**– ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు**



**పత్తికొండ, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు అన్నారు. పోషణ మహోత్సవాల్లో భాగంగా గురువారం పత్తికొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు, ఆర్‌డిఓ రామలక్ష్మి, ప్రాజెక్టు ఆఫీసర్ లలితలు హాజరయ్యారు. ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు తప్పక తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండి పిల్లలు కూడా ఆరోగ్యంగా దృడంగా పుడతారన్నారు. అనంతరం గర్భవతులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్, వెంకటపతి, సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, అంబిక, త్రివేణి, సుమిత్రమ్మ, సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# క్రీడామైదానం ఏర్పాటు చేయాలని సిఎంకు వినతి

**హొళగుంద, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

హొళగుంద మండలంలో క్రీడామైదానం నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిని అందించినట్లు టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ హొళగుంద మండలంలో 4మాధ్యమాలు కలిగి అత్యధిక విద్యార్థులు కలిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు జూనియర్ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కాలేజీ మండల వ్యాప్తంగా వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలు కలిగి ఉండడంతో పాటు మరీ ముఖ్యంగా హొళగుంద మండలం నుండి వివిధ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది పథకాలను పొంది రాణిస్తున్న క్రీడాకారులకు 4ఎకరాలు ఆట స్థలాన్ని కేటాయించాలన్నారు. ఇండోర్ స్టేడియం నిర్మాణంతో పాటు క్రీడల కోర్టు, వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలని ఇది మండల విద్యార్థులు, ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. అలాగే మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల కల్పన కొరతను తీర్చి మండల విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆయన కోరారు.



# వంద రోజుల కార్యక్రమం జరుపుకోవడానికి సిగ్గుండాలి - ఎమ్మెల్యే విరూపాక్షి

**- సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి వంద రోజుల పాలన కార్యక్రమం ఎలా జరుపుకుంటారు**

**ఆలూరు రూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వంద రోజుల పాలన కార్యక్రమం ఎలా జరుపు కుంటారంటూ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మండి పడ్డారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయకుండా ఇప్పుడు మంత్రులు, కూటమి పార్టీ ఎమ్మెల్యేలు వంద రోజుల పాలన కార్య క్రమం జరుపుకోవడానికి సిగ్గుండాలని ఆయన విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు అమ్మఒడి, రైతులకు రైతుభరోసా సకాలంలో అందించామని ఆయన గుర్తు చేశారు. కాని ఇప్పుడు ఈ ప్రభుత్వం విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు అన్నదాత పథకం ఇప్పటి అమలు చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అలాగే సంవత్సరానికి ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు మహిళలకు నెలకు రూ.1800 సాయం అందించడంలేదని ఆయన గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సీఎం సహాయ నిధికి సహాయ సహకారాలు అందిస్తుంటే వీళ్లు మాత్రం వంద రోజులలో కూటమి ప్రభుత్వ పాలన ఎలా ఉందంటూ ప్రజల్లోకి వెళ్లితే తరిమి కొడతారని ఆయన అన్నారు.

# త్వరతగతిన ఇండ్లు పూర్తి చేయాలి

**: హౌసింగ్ డీఈఈ లాలికృష్ణ..**

**- వచ్చే మార్చి 31 నాటికి పూర్తయిన ఇళ్లకు బిల్లులు..**



**కోసిగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో నిర్మించుకుని అసంపూర్తి ఉన్న ఇళ్లను ఈ డిసెంబరు చివరి నాటికి పూర్తి చేసుకోవాలని, పూర్తయిన ఇళ్లకు సంబందించి వచ్చే మార్చి చివరి కల్లా పూర్తి స్థాయిలో బిల్లులు ఇవ్వడం జరుగుతుందని హౌసింగ్ డీఈఈ లాలికృష్ణ తెలిపారు..ప్రభుత్వాలు జిల్లా మొత్తంను కుడా(కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి) కిందకి తీసుకురావడంతో అన్ని కూడా కుడా కిందనే పనిచేస్తాయన్నారు.. ముఖ్యంగా గతంలో పియంఏవై కింద అర్బన్‌లో కట్టుకున్న ఇళ్లకు సంబందించి ఇంకా అసంపూర్తిగా ఉన్నఇళ్లను లబ్దిదారులు త్వరతగతిన పూర్తి చేసుకోవాలన్నారు.. మంత్రాలయం సబ్ డివిజన్‌కు సంబందించి మొత్తం 5380 గృహాలుమంజూరు కాగా అందులో 2259 గృహాలు పూర్త య్యాయని వీటికి సంబందించిన బిల్లులు లబ్దిదారులకు చెల్లించడం జరిగిందన్నారు.అయితే ఇంకా మిగిలిన 3571 గృహాలను ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయాలనా న్నరు..పూర్తి చేసిన ఇళ్లకు మాత్రమే మార్చిచివరి నాటికి బిల్లులు మంజూరు అవుతాయని, ఒకవేళ మార్చి తరువాత ఎలాంటి బిల్లులు మంజూరు కావని తెలిపారు..ఇక సబ్‌డివిజన్ మంత్రాలయం పరిధిలోని కోసిగి మండలంలో 2292 గృహాలు మంజూరు కాగా ఇందులో 1254 ఇళ్లు మాత్రమే పూర్తిఅయ్యాయని, కౌతాళం మండలంలో 1719 ఇళ్లు మంజూరు కాగా ఇందులో 835 గృహాలు, మంత్రాలయం మండలంలో 1980కిగానూ 826, పెద్దకడబూరు మండలంలో 767 ఇళ్లు మంజూరు కాగా కేవలం 464 గృహాలు మాత్రమే పూర్తి చేయడం జరిగిందనా న్నరు..కావున లబ్దిదారులు ఈ విషయాలను గుర్తించుకుని వెంటనే అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయాలని కోరారు.. ఈ సమావేశంలో కోసిగి హౌసింగ్ ఏఈఈ శేఖర్‌బాబు, డాటా ఎంటర్ ఆపరేటర్ లంకేష్ పాల్గొన్నారు..

# టిడిపి కార్యకర్త మృతి నివాళిలు అర్పించిన భూమా



**నంద్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** పట్టణంలోని 1వ వార్డు హరిజనపేటకు చెందిన టిడిపి నాయకుడు అరంగుల బాలు తమ్ముడు ఆనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో నంద్యాల నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మృత దేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీగా బాధ్యతలు తీసుకోన్న ఉపేంద్రబాబు



**ఎమ్మిగనూరు. జూన్19ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలో నూతన డిఎస్పీగా బాధ్యతలు గురువారం డిఎస్పీ కార్యలయం నందు ఉపేంద్రబాబు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మిగనూరు సిఐ సుదర్శన్ రెడ్డితో పాటు కోసిగి మంజునాథ్, కౌతాళం అశోక్ కుమార్ సిఐలు, ఎస్ఐలు ఎమ్మిగనూరు డాక్టర్ నాయక్, రూరల్ శ్రీనివాసులు, నందవరం శ్రీనివాసులు, మాధవరం విజయ్‌కుమార్, మంత్రాలయం పరమేష్ నాయక్, పెద్దకడబురు నిరజన్ రెడ్డి, కోసిగి చంద్రమెహన్‌లు డిఎస్పీ కార్యలయం నందు డిఎస్పీ బాధ్యతలు స్వీకరించిన ఉపేంద్ర బాబు, పోలిసులు మర్యాద పూర్వకంగా కలిశారు.

# ప్రతిఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**బనగానపల్లె, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ.కౌలస్యదేవి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ.కౌసల్యదేవి ఆధ్వర్య ంలో గురువారం స్వచ్ఛత హీ సేవా-2024 చాంఫియన్ ర్యాలీని కళాశాల నుంచి కరెంట్ ఆఫీస్, పెట్రోల్ బంకు సర్కిల్ వరకు నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు బాబునాథ్ ముందుగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌసల్యదేవి, బాబునాథ్‌లు మాట్లాడుతూ ర్యాలీ ఆవశ్యకతను విద్యార్థులకు తెలుపుతూ ప్రతి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ర్యాలీలో విద్యార్థులు ఏ కదమ్ స్వచ్ఛతకే ఔర్ మరియ క్లీన్ ఇండియా, బ్యూటీ ఫుల్ ఇండియా అని నినాదాలతో ర్యాలీని కొనసాగించారు. స్వచ్ఛత ఔనత్యాన్ని చాటిచెప్పే విధంగా దేశభక్తిని కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వసుంధరమ్మ, మహమ్మద్ గౌస్, రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి, రవికుమార్, నాగరాజారెడ్డి, వరలక్ష్మి, రుషిశ్వరుడు, చంద్రకళ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ ఆక్రమిత భూమిని పరిశీలించిన అధికారులు



**మాధవరం(మంత్రాలయం), సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ఉన్న మారుతి ఇస్పాట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆక్రమించుకున్న ఓరైతు భూమిని మండల రెవిన్యూ అధికారులు గురువారం పరిశీలించారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన గొల్ల ముత్తమ్మ అనేరైతుకుఫా ్యక్టరీ సమీపంలో సర్వే నంబర్ 154లో 6.47 ఎకరముల భూమివుంది. అయితే రైతు గొల్ల ముత్తమ్మ అత్తగారైన గొల్ల తాయమ్మ ఫ్యాక్టరీకి విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ సృష్టించి అక్రమంగా ఆన్‌లైన్‌లో ఫ్యాక్టరీ యాజమాన్యం నమోదు చేయించుకున్నట్లు రైతు తెలియజేశారు. ఆన్‌లైన్‌లో ఉన్న ఫ్యాక్టరీ యాజమాన్య ం పేరు తొలగించి మాభూమి మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు రైతు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా తహశిల్దార్ సల్కాపురం రవి ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఆదాము ఆధ్వర్యంలో పొలాన్ని పరిశీలన చేశారు. నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఆర్ఐ తెలియజేశారు. వీరివెంట విఆర్ఓ సాయినవ్య, సర్వేయర్ ఉరుకుందాచారి, గ్రామ సేవకులు నరసింహులు తదితరులు ఉన్నారు.

# వానాల గ్రామంలో డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో పీర్ల పండుగ

**: శాంతి భద్రతాలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకోక తప్పదు**

**: 9 సంవత్సరాల తర్వాత గ్రామంలో పీర్ల పండుగ వేడుకలు**



**ఆత్మకూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాలలో జరిగే అని పండుగలను ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకునే విదంగా గ్రామ ప్రజలు ముందుకు రావాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని పాము లపాడు మండలం వానాల గ్రామంలో జరుగుతున్న పీర్ల పండుగను ప్రత్యేకంగా పర ్యవేక్షణ కొనసాగించారు. గ్రామ ప్రజలకు పండుగలపై అవగాహన కల్పించారు. 9 సంవత్సరాల తర్వాత గ్రామంలో ఇరువర్గాల మద్య జరిగిన చిన్న పాటి వివాదలకు సోదరబావంతో కలసిమెలసి పండుగలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికి పండుగలను అడ్డుపెట్టుకోని శాంతి భద్రతాలకు విఘాతం కలిగించే విదంగా గ్రామ ప్రజలు ప్రవర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. ఏవైన గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకోని రావాలని వివరించారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు కలసిమెలసి పల్లెటూరు వాతవరణంలో సంప్రదాయపు పండుగలను జరుపుకునే విదంగా ముందుకు వెళ్లాలని సూచించారు. వీరి వెంటా ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి , పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు, ఆత్మకూరు ఎస్ఐ హుసేన్, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి



**మిడుతూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త;**

విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకున్నప్పుడు ఆరోగ్యం బాగుంటుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి అన్నారు. ఈ మేరకు గురువారం మిడుతూరు మండలంలోని కలమందలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం పోషన్ మా కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు న్యూట్రిషన్, 1000 రోజుల ప్రణాళిక హైజిన్, శానిటేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ పోటీలను చేపట్టారు. ఇందులో మొదటి బహుమతి డి.ఆలియా, రెండో బహుమతి కె.రీతిక, మూడో బహుమతి సింధులకు హెచ్ఎం మల్లికార్జుననాయక్ చేతులమీదుగా అందించారు. అనంతరం ఏఎన్ఎం జ్యోతినిర్మలతో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించారు. అలాగే అంగనన్‌ఆడీ కేంద్రంలోని చిన్నారులకు హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించారు. స్కూలు పిల్లలతో యోగా చేయించి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నసీమాబేగం, శ్రీలక్ష్మి, షాజహాన్, ఇందిరావతి, ఏఎన్ఎంలు జ్యోతినిర్మల, ఆశావర్కర్లు కె.శారదమ్మ, డి.సువర ్ణ, దేవమ్మ, అంగనన్‌ఆడీ టీచర్లు నూర్జహాన్, దేవభాగ్యమ్మ తదితరుఉ పాల్గొన్నారు.

# మశీదులకు మైక్ సెట్టు ముసలాల్లు పంపిణీ



**నంద్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిది**

విజయవాడ వరద ప్రాంతాల్లో నష్టపోయిన మశీదులకు అంజుమన్ అహాలే ఇస్లాం పొద్దుటూరు కడప జిల్లా కర్నూలు ముస్లీం సోదరులు మరియుమహీర ఖాన్ అద్వర్యంలో మైనార్టి హక్కుల పరిరక్షణ సమితి సహకారములో మశీదులకు మైక్‌సెట్టు ముసలాల్లు లను మంత్రి ఫరూక్ పంపినీ చేశారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ విజయవాడ వరద ప్రాంతంలో పరామర్శించే ప్రక్కఇయిలో బాగంగా వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించినప్పుడు మశీదులోకి వెళ్లడము జరిగిందన్నారు. అ సందర్భములో మశీదులు పూరి ıగా వాటర్లఓ మునిగి పోయి ఒక్క మశీదుకు రూ లక్షల నుంచి రెండు లక్షల నష్టము వాటిల్లిందని గుర్తించామన్నారు ఈ అంశాన్ని మంత్రి ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకుని వెళ్లడము జరిగిందని చెప్పారు. అయితే ప్రభుత్వం దగ్గర ఉన్న నిదుల సమస్యను గుర్తించి అన్ని ప్రభుత్వం చేయాలంటే సాద్యం కాదని ప్రభుత్వంలో పాటు తన వంతు కర్తవ్యాన్ని ప్రతి ఒక్కరు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో లాగే రాయలసీమ ప్రాంతంలో ముస్లీం అదికంగా ఉన్నందున కొంతమంది ముఖ్యనాయకులతో మాట్లాడి వెంటనే వాటికి మరమ్మత్తులు చేపిస్తే బాగుటుందని బోర్డు సిఈఓకుఎ నివేదికను కోరగా దాదాపు 60 మశీదులల్లో వరద ప్రభావానికి దెబ్బతిన్నట్లు తెలియజేయడము జరిగిందన్నారు. ఈ 60మశీదులకు తక్షణ సహాయం కింద ప్రొద్దుటూరు కర్నూలుకు చెందిన ముస్లీం సోదరులు మొదటి విడతగా నష్టపోయిన 60మశీదులకుమైక్ సెట్టు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు వారికిమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వార అద్వర్యంలోనే రూ 9లక్షల ఖర్చుతో 60మైక్ సెట్లను అందించామని అలాగే రూ 13లక్షల ఖర్చుతోకూడిన జానిమాజ్ (ప్రేయర్‌మాట ్స) అందించామని చెప్పారు.